"పారూ! పారూ! ...."

"ఏమిటా అఱుపులు దేవదాసుగారూ!" అంటూ వంటింటి బయటకు వచ్చింది పార్వతి.



"ఎవరొచ్చారో చూడుమరి!" అన్నాడు విశ్వం

పార్వతి ప్రకాశాన్ని ఎగాదిగా చూసింది

చిరునవ్వు నవ్వి తలదించు క్కూర్చున్నాడు ప్రకాశం

"ఏమిటాచూపులు? పెళ్ళికొడుక్కి దృష్టి తగులుతుంది" అని నవ్వాడు విశ్వం

"అక్కయ్య దృష్టి తమ్ముడికి తగల్దు లెండి ఏమయినా కొంటె చూపులంటే మీ బావగారివే తగలాలి. అన్నట్టు తమ్ముడూ! మరి మఱదల్ని తీసుకువస్తానని వారంనాడు చెప్పావు! రావటమే ఇన్నాళ్ళకి పైగా ఒంటరిగానా?"

"క్రొత్త కాపురం. క్రొత్త ఇల్లాలు. మరి కొన్నాళ్ళు పోనీ దారిలో పడతాడు." విశ్వం మేలమాడాడు

అప్పటికి ప్రకాశం గొంతు పెగిలింది. "లేదక్కయ్యా! నేనింటినుంచి రాలేదు. బజారుకి పనిమీద వచ్చి మిమ్మల్ని చూడాలని పించి ఇలా వచ్చేశాను ఒకటి రెండు రోజుల్లో రాధను తీసుకువస్తాగా!"

"చూసారా మరి మా తమ్ముడంటే!" అని భర్తని గేలిచేసింది పార్వతి

"అయితే నమ్మమంటావ్"

"మీరు నమ్మకపోతే మాకొచ్చే నష్టమేం లేదు"

"పోన్లే, కష్టపడి వచ్చాడు — కాఫీ అయినా ఇయ్యి"

"పాపం, మీరు చెప్పకపోతే ఇవ్వను కామాలు" అని మూతి బిగించి భర్తని పరిహసించింది భామామణి

నవ్వు దాచుకొని ఎర్రబడ్డ ముఖంతో మిత్రుడిని పరీక్షగా చూశాడు "ఓరి పెళ్ళి కొడకా! అసలు సంగతేమిటో చెప్పకుండా నన్నాడిపోసుకుంటావెందుకు? కన్నెత్తి చూడ్డం లేదా? పన్నెత్తి పలకటం లేదా? మురిపించి ముట్టుకోనివ్వటం లేదా? నవ్వటం లేదా! నవ్వించటం లేదా! ఏమిటి నీ బాధసలు?"

"నువ్వెలా ఊహించావోకాని.. ఇప్పుడు నువ్వు చెప్పినవేవీ చేయటంలేదు. నన్ను చేయనీయటమూ లేదు" ప్రకాశం ఏదో సిగ్గుతో ముసుకుపోతున్నాడు

"పోనీ పోట్లాడుకున్నారా?"

"ఊహూ!"

"అంటే, కుస్తీపట్టని కాదు మాట మాట వచ్చిందా అని" అని నవ్వాడు విశ్వం.

"లేదు అదేంలేదు మాట మాట రావటానికి కల్సి కాపరంపెట్టి ఎన్నాళ్లయిందని? అదీకాక, నేనెలా మాట్లాడతానో నీకు తెలియదా?"

సాలోచనగా అన్నాడు విశ్వం. "మీవాళ్ళ గురించి గొప్పగా చెప్పుకోవటం — లేకపోతే, వాళ్ల వాళ్లని చిన్నబుచ్చటం అలాంటి వేవన్నా.."

"ఛ! అంత చిన్నబుద్ధి నాకెలా ఉంటుం దనుకున్నావురా!"

"అహాం అనుమానిస్తున్నాను. పోనీ, అప్పట్లు ముచ్చట్లు తీర్చనివి చాలలేదని.. అలాంటి వేవన్నా"

"అదేం ప్రశ్నరా విస్సూ! నువ్వు కావాలని రానిని నాదాన్ని చేశావే! ఇంకా అలాంటి అసంతృప్తి మాటలు ఎలా మాట్లాడతాను? నా మనస్సెటువంటిదో నీకు తెలియదూ?"

"ఏమీ కాలేదంటావ్! ఏదో అయినంత హడావిడిగా చేస్తోందంటావ్! మరెందుక

పార్వతి లోపలికి వెళ్ళగా చూసి విశ్వం చేతులు పట్టుకుంటూ, "నీతో అర్జంటుగా మాట్లాడాలిరావిష్నూ!" అన్నాడు ప్రకాశం రహస్యంగా

"అయితే, బయటకు పోదామా!"

"ఆ! అక్కయ్య వినటం అంత మంచిది కాదు"

"సరే, చక్రం ఉద్దవేస్తాలే!" అని నవ్వాడు విశ్వం

పార్వతి కాఫీ కప్పులతో వచ్చింది

కాసేపు కబుర్లు చెప్పుకున్నారు ప్రకాశంకి పెళ్ళయి నెలయింది క్రొత్త కాపురంపెట్టి పది రోజులయింది అసలు పెళ్లి కుదిర్చిందే విశ్వం, పార్వతీను విశ్వం ప్రకాశానికి చుట్టం కాదు—అంతకంటె ఎక్కువ. ప్రాణ స్నేహితు డన్న మాట చిన్న పార్వతి సొంత అక్క కంటె మిన్న

అతని క్రొత్త కాపురం గురించి తరచి తరచి అడిగింది పార్వతి. ఆమెకు సంతృప్తి కలిగేలా జవాబులిచ్చాడు ప్రకాశం

ఇంతలో పసిపిల్లవాడు నిద్రలేవటంతో పాలు పట్టటానికి లేచింది పార్వతి

"మరి నే వెళ్ళొస్తా నక్కయ్యా!" అన్నాడు ప్రకాశం

"అప్పుడేనా! కాసేపు కూర్చోవూ?"

"నీ పిచ్చికాని పెళ్ళాన్నక్కడ పెట్టు కొని మనతో వాడికి పనేముంది చెప్పు ఆట్టే సేపు ఆపితే మనల్ని తిట్టుకుంటాడు కూడాను. నేనలా మీ తమ్ముణ్ణి వీధి మొగదాకా సాగనంపి వస్తా"

"వీడి మాటలు నమ్మకక్కయ్యా!"

"ఆయన, ఆయనమాటలు మనకి క్రొత్తే మిటికాని రేపు తప్పకుండా రాధను తీసుకురా తమ్ముడూ!"

"అలాగే!"

మిత్రులిద్దరూ వీధినపడ్డారు ఐదు నిమి షాల్లో ఎవరూలేని చోటు చూసుకొని మరీ వోళ్ళు విప్పారు అంతవరకు ఎవరిఆలోచనల్లో వాళ్ళున్నారు.

"ఏమిట్రా చెప్పాలన్నావ్?"

"ఉదే ఎలా చెప్పాలా అని ఆలోచిస్తు న్నాను"

"ఎలా చెప్పినా అర్థంచేసుకుంటాను. అసలు సంగతేమిటో చెప్పు ముందు"

"రాధ సంగతే నాకు అర్థం కావటం లేదురా"

"అంటే?"

"వచ్చిననాడు ఎంత చలాకీగా ఉందో నువ్వే చూశావుకదా! మొదటి మూడు రాత్రిళ్ళు ఎంత మురిపించిందో నేన్నీకు చెప్పానుకదా!." ప్రకాశం బుగ్గలు ఎర్ర పడ్డాయి

విశ్వం నవ్వాడు. "ఇప్పుడు ప్రణయ కలహం ప్రారంభించిందా ఏం?"

"ఏమో అదేమిటో అర్థమై తేగా అసలు"

"ఏమంటుంది? రాత్రింబగళ్ళు గదివిడిచి రానివ్వటంలేదా?.. మంచం మీంచి దిగ నివ్వటంలేదా?"

"వేళాకోళం కాదురా! సీరియస్‌గానే చెపు తున్నాను"

మూతి ముడుచుకుంటుంది. ఎందుకని ముట్టుకోవద్దంటుంది!. ఆ! ఒకవేళ పక్కింటి పంకజాక్షి పళ్ళు ముత్యాల్లా ఉన్నా యనో ఎదురింటి ఎలనాగ కళ్ళు కలువ రేకుల్లా ఉన్నాయనో మరో జఘన సుందరి"

"పోరా! నేను గుడుసుళ్ళుపడి చస్తుంటే నీకంతా ఆటగా ఉంది"


విశ్వం గలగల నవ్వాడు "ఈమాత్రం వేళాకోళానికే మగాడివి — నువ్వే మూతి ముడుచుకున్నావే అలాంటి మాటలంటే ఆడపిల్ల.. అందులో క్రొత్త పెళ్లాం కలహాంతరిత కాకుండా ఉంటుందా?"


"అబ్బే, అలాంటి మాటలేం అసలేదురా!.. అదీకాక"


"రాధంత అందమైనది ఆ మట్టు ప్రక్కల ఉంటేగా అసలు!"

ప్రకాశానికే నవ్వు వచ్చింది.

"మరయితే, అమ్మాయి ఎందుకలిగిందం






లిచెన్‌సా
వాడండి

WHEN NATURE FAILS

H New Super Height మరింతఎత్తు,పొడ గు కాగలరు ( 2నుండి 8అం వరకు హాచి)

For Super Heihtness

మీరూపొడుగు పెరగడుచూంటే ప్రపంచప్రఖ్యాతి పొందిన మా హైటెక్స్ HYTFX ఔషధాన్ని వాడండి వయోపరిమితిలేదు స్త్రీలు, పురుషులు కూడా పుచ్చుకోవచ్చు HYTEX is a great name and meant for popular people వెల బుడ్డి 1 కి (20 Tabs) Rs 4 75 పోస్టేజి అదనం 3 Phails (60 Tabs) Rs 14-25 Postage free

SCIENCE HAS SOLVED THE PROBLEMS

STOP GREY HAIR పిన్నవారుగా అగుపించండి మీారు పిన్న వారైనట్టేమీారు అనుభవిస్తారు (Feel) Unobtainable anywhere else in the world. సంవత్సరాలుగా జరిపిన పరిశోధన ఫలితమైన బాల్ కాలా తేల్ BAL KALA TEL New Brilliantine Hair Colour అద్భుతముగ తెల్లజుట్టును శాశ్వతంగ నల్లబడేట్లు చేస్తుంది వెల బుడ్డి 1కి Rs. 4 cnly. పోస్టేజి ఆదనం 3బుడ్లు Rs. 8 80 పోస్టేజి ఉచితం తల తెల్లగాగాని, రంగువేసినట్లుగాని అగుపించదు షరా ఉత్తరాలుఇంగ్లీషులోవ్రాయండి.

(Correspond in English)

M/S. VICTORIA COMMERCIAL COY, A M W (2/76) Flat Door No 3883X, Beat No 1, Ambala Cantt-133001 (N I)

# నిజం చెప్పకు -

టావ్ ? " అన్నాడు విశ్వం సాలోచనగా ఎటో చూస్తూ

"అదే అర్ధం కావటంలేదు సరిగా మాట్లాడదు అసలు తనంతట తను పెదవి కదపదు ఏదయినా అడిగితే ముక్తసరిగా ముగిస్తుంది. తలదించుకుని ఏదో తపస్సులో కూర్చున్నట్లుంది. ముఖం నావైపు త్రిప్పుకుంటే చేరులు త్రోసేస్తుంది రెండు మూడు రాత్రిళ్లు నుంచి విడిగా పడుకుంటోంది బ్రతిమాలాను — బామాలాను ఏంచేసినా ఉలకదు—పలకదు. కొంచెం బలవంతం చేయబోతే తనకొంట్లో బాగోలేదంటుంది. పోనీ, డాక్టరి దగ్గఱకి వెడదామంటే వద్దంటుంది బయట సరదాగా తిరుగుదామన్నా ఇష్టపడదు ఆఖరికి అక్కయ్య దగ్గరకి లీసుకువస్తే అసలు విషయం బయట పడుతుందేమో అని ఆశించాను. అందుకూ ఒప్పుకోలేదు అసలు తనకెక్కడికీ వెళ్లాలని లేదంది పోనీ, వాళ్ళ వాళ్ళ గురించి బెంగ పెట్టుకుందేమో — అని వాళ్లని పిలిపించనా— అని అడిగాను వద్దంది. లేకపోతే, పుట్టింటికి వెడతావా—అని అడిగితే జవాబివ్వదు అసలు ఆమె బాధేమిటో చెప్పకుంటేగా తెలిసేది! మూడు రోజుల్లో మనిషి మూడోవంతుకు తగ్గిపోయిందంటే నమ్మ. ఆ పెళ్లినాటి కళ అంతా ఏమయిందో ఆమె ఎందుకంతగా దిగజారిపోయిందో నాకర్ధం కావటం లేదు రెండు రోజుల్నించి నాకు మనస్సు మనస్సులో లేదు మా క్రొత్త కాపురం ఇలా చుక్కల్లో పడుతోందని ఏమని అక్కయ్యకు చెప్పను? అందుకనే . మీ యింటికి రావటంకూడ మానుకున్నాను ఇలా ఆత్మోద్రేకాలం సాగితే నాకు మరింత మతిపోతుందని భయపడి ఇలా పరుగెత్తుకు వచ్చాను"

విశ్వం మాట్లాడలేదు. నిమిషంసేపు ఆలోచిస్తూ ఉండిపోయాడు

ప్రకాశం అతనివైపు ఆత్రులగా చూస్తూ కూర్చున్నాడు

ఉన్నట్టుండి విశ్వం అడిగాడు "సునంద సంగతిగాని రాధకి చెప్పావా ?"

ప్రకాశం ఉలిక్కిపడ్డాడు అతని ముఖం వెల తెలబోయింది

"ఏమిట్రా అలా చూస్తావ్? అడిగిన దానికి చెప్పు"

అప్పటికే నీరస పడిపోయాడు ప్రకాశం "ఊఁ! చెప్పాను"

"ఎంత పనిచేసావురా! ఇంత తెలివి తక్కువవాడివని నేనెప్పుడూ అనుకోలేదు" అన్నాడు విశ్వం ఉసూరుమంటూ

ప్రకాశం అప్పటికే సగం మునిఁగిపోయాడు తను చేసింది తప్పని స్నేహితుడనటం అతనికి రుచించలేదు "నేనేం ఘోరం చేయలేదు జరిగిందేదో రాధకు చెప్పాను ప్రేమలో మనస్ఫూర్తిగా నింపుకొనే వాళ్ళ మధ్య ఎటువంటి అరమరికలు ఉండ కూడదని"

"నీకు సునందకి మధ్య జరిగిన పురాణమంతా పెళ్లానికి చెప్పుకున్నావ్! . అందులో క్రొత్త పెళ్లానికి! పైగా అది నేరం కాదంటావా? ఏం—ఘనకార్యం అనుకుంటున్నావా? పెళ్లామా! .. నా గుండెల్లో నీ కంటె ముందొకత్తె కాపురం చేసిపోయిందే— అని అంటే ఏ ఆడదయినా అందులో క్రొత్త పెళ్లికూతురు — ఎలా సహించి ఊరుకుంటుందనుకున్నావురా!"

"సునందతో ఎంత పరిచయముందో నీకు మాత్రం తెలీదా? ఇందులో అపార్ధం చేసుకోవల్సిందేముందని? సరదాగా సినిమాలకి వెళ్ళామని.. రెండు మూడుసార్లు పిక్నిక్‌లకి వెళ్లామని చెప్పినంత మాత్రాన"

"పెద్దవాళ్లొప్పుకుంటే పెళ్లి కూడ చేసుకుందామని కూడా చెప్పకపోయావ్!"

ప్రకాశంకి ఉక్రోషంతో కళ్ళు నీళ్ళు తిరిగాయి "నిజం చెప్పటం కూడ తప్పేనంటావా విస్సూ!"

"పిచ్చివాడా! నిజం చెప్పాలంటేదని ఆ మాత్రం తెలియదుట్రా! నిజమో నిజమో అని మనం ఏడుస్తాం కాని అసలు అబద్ధాన్నికున్న అవసరం నిజానికి ఎప్పుడూ లేదురా! సత్యహరిశ్చంద్రుడి కథ మన పెద్దవాళ్ళు అంత ఇదిగా ఎందుకు చెప్పారంటావ్! నాయన్లారా! ఎప్పుడూ నిజం చెప్పి అన్ని అవస్తలు పడకండిరా అని భోధించటానికే!"

"పోరా! నీ వేళాకోళం నువ్వూను"

"పరిహాసం కాదురా వెర్రినాయనా! నేను చెపుతున్న ఈ మాట మాత్రం నిజం! చాలా చాలా నిజాలున్నాయి చూసావ్! అవెప్పుడూ చెప్పకూడనివే అంతెందుకు ఇప్పుడు నువ్వొక నిజం చెప్పావ్! నీ రాధ నీ పాత కథను సరదాగా తీసుకుంటుందని... నీ తప్పులు

క్షమించి నీ నిజాయితీని మెచ్చుకొని మేక తోలు కప్పుతుందని ఏవేవో పిచ్చి ఊహలకి పోయి ఆకాస్తా చెప్పేసావ్! ఇప్పుడేముంది ? ని కొత్త కాపురంలో నెరుసు రగిలింది .. అసలు ఆ నిజమంటూ ఒకటుందని తనకు తెల్సి నిన్ను నిలదీసి అడిగిందంటావా ?"

"ఉహూఁ"

"మరెందుకు చెప్పావ్ ?"

"నేనేం పనిగట్టుకు చెప్పలేదు"

"అదేరా పిచ్చి ప్రకాశం! అమ్మాయి నిన్ను కబుర్లలో పెట్టి నీ గుట్టు మట్టు లాగిందేమో!"

"అదేంకాదు ఏదో కాలేజీ కబుర్లు వచ్చాయి సునంద మాట వచ్చి"

"అప్పుడు వెంటనే నా మాజీ ప్రియురాలు అని గొప్పగా చెప్పేసుంటావు"

"ఒకవేళ చెప్పానే అనుకో—అంతలో నన్ను దూరంగా త్రోసేయటంవల్ల ప్రయోజనమేముంది ?"

"ఓరి చిట్టితండ్రీ! ఆడదాని మనస్సు ఎంత పదునుగా ఉంటుందో నీకేంతెల్సు! ఏమంత అనుభవముందని ? సునంద ఎవడినో పెళ్లి చేసుకుపోతే మూడురాత్రిళ్లు పగళ్లు కంటికి ధారగా ఏడ్చావు తర్వాత రాధని చూపించి పెళ్లాడరా పెళ్లికొడకా అంటే ఎగిరి గంతేసావ్! ఇప్పుడదే రాధ మూతి ముడుచుకుంటే గిల గిల కొట్టుకుంటున్నావ్!"

"ఇప్పుడు నా మనస్సులో - నువ్వుతప్ప ఎవ్వరూ లేరని చెప్పటం తప్పంటావా ?"

"కాదు ఒకప్పుడు ఎవరో ఉండి వెళ్లారనటం తప్పు"

"ప్రేమించే మనసుంటే తప్పేమిటో ఒప్పేమిటో తెల్సివస్తుంది"

విశ్వం నవ్వాడు "అయితే, రాధ మీద నీకంత ప్రేముందంటావ్!"

"ఏం? నీకనుమానమా!"

"అసలు ప్రేమంటే ఏమిటి?"

"ఇదేమన్నా సినిమా అనుకున్నావా—డైలాగులు దంచటానికి!?

"జీవితంలో వాటి అవసరం లేదనుకున్నావా? నీకో నిజం చెప్పనా? అహఁ! నీతోచెప్పవల్సినదేలే! నీకు సంబంధించినదేలే!"

"ఏమిటది?"

"ఆనాడు సునంద మీదున్నదీ ప్రేమ కాదు— ఈనాడు రాధమీదున్నదీ ప్రేమకాదు. ఇంకా ప్రేమించటమంటూ నీకు తెలియనే తెలియదు .."


## విటమిన్లు మరియు ఖనిజములు మీ కుటుంబము యొక్క ఆరోగ్యమునకు ఎంతో అవసరము




## వారికి తగినన్ని లభిస్తున్నాయా?

అవి లభించకపోతే, వారికి ప్రతి రోజూ విమ్‌గ్రాన్ బిళ్ళ యివ్వండి. రోజంతా మి కుటుంబంలోని వారందరినీ ఉత్సాహంగా, శక్తివంతంగా ఉంచేందుకు విటమిన్లు, ఖనిజ పదార్థాలుగల విమ్‌గ్రాన్ వాడండి.

**విమ్‌గ్రాన్®**

వివిధ విటమిన్లు మరియు ఖనిజములుగల బిళ్లలు
(11 విటమిన్లు + 8 ఖనిజ పదార్థములు






SQUIBB®
SARABHAI CHEMICALS LTD

® ఇ ఆర్ స్క్విబ్ & సన్స్ ఇన్‌కార్పొరేటెడ్ వారి రెజిష్టర్డ్ ట్రేడ్ మార్కుకు చిహ్నం (దీని లైసెన్స్‌డు ఉపయోగదారులు ఎస్‌సిఎల్.)

**ఒక విమ్‌గ్రాన్ మిమ్ములిని రోజంతా శక్తివంతముగా ఉంచుతుంది**

Shilpi SC 2A/75 tel

ప్రకాశం ముఖం విప్పారింది. "కోప్పడకు నీకింకా ఆ అవకాశంరాలేదు. నమ్మలేవుకదూ !"

"అర్థం పర్థంలేని మాటలు ఎవరు మాత్రం నమ్మగలరు !"

విశ్వం నవ్వాడు "పోనీ, నా సంగతొకటి చెపుతాను. వింటావా ?"

"చెప్పు."

"ఆ మధ్య వెంకట్రావని నా ఫ్రెండొకడు కనిపిస్తే పరిచయం చేసాను. గుర్తుందా?"

"ఆఁ! లవ్ మారేజ్ చేసుకున్నాడని చెప్పావు కూడాను"

"వాడి శ్రీమతి సంగీత. ఆమె, వాడు, నేను అంతా క్లాసుమేట్సుం ఆమె అందరి లాంటిది కాదు ఓ స్టెప్ ఫార్వార్డ్ ... అర్థమయిందా? నువ్వు ప్రేమించి పెళ్ళిచేసుకుంటానంటే భయపడి పారిపోయిన సునంద లాంటిది కాదు. మనం సరదాగా ప్రేమించుకొని— ఆ తర్వాత చక్కగా పెళ్ళిచేసుకుందాం. అని నన్ను రారెత్తించిన సాహసికురాలు!"

# నిజం చెప్పకు

ప్రకాశము నవ్వాడు "మరి ఆమె ప్రపోజల్‌కి ఎందుకొప్పుకోలేదు నువు! ."

"పెళ్ళి చేసుకొని ప్రేమించుకుంటే మంచిదని నేనన్నాను ఆ పెళ్ళేదో ఉద్యోగం వచ్చాక చేసుకుందామనీ అన్నాను"

"ఛ! ఇంత పాత చింతకాయలాంటి మనిషేమిటని ఆ వెంకట్‌ని ప్రేమించిపెళ్ళాడేసిందన్న మాట!"

"అవును. ఆమె లెక్కలో ప్రేమించుకొని చేసుకున్నదే పెళ్ళి— పెళ్ళాడి ప్రేమించటం అదంతా హంబగ్!"

"వెంకట్ నిజంగా లక్కీ ఫెలో"

విశ్వం నవ్వాడు. "అనే అంతా అనుకుంటారు కాని, అసలు సంగతి వింటే అతనంత పూర్ ఫెలో లేడని నువ్వంటావు!"

ప్రకాశం ఆశ్చర్యపోయాడు "ఏం?"

"కాలేజీలో చదువుకునే రోజుల్లో సరదాలకి—షికార్లకి కావల్సినంత ఓపిక, తీరిక ఉంటాయి కాని, అదే జీవితంలో స్థిరపడ్డాక కోరిక ఉన్నా అవకాశాలుండవు ఉత్సాహమున్నా తీరుబడి వుండదు మాసంగతే తీసుకో! పెళ్ళయిన కొత్తలో మా అక్కయ్య, నేను ప్రతీ సాయంత్రం బయటకు షికారు వెళ్ళే వాళ్ళం. హోటలుకనో, సినిమాకనో, షాపింగ్‌కనో— దేనికో ఒకదానికి విసుగనేది లేకుండా తిరిగేవాళ్ళం— . మరిప్పుడు? నెలకోసారి బయటకు వెళ్ళటమే గగనం ఆఖరికి చీర కొనుక్కోవల్సివచ్చినా— నన్నే చీరలో చూడాలని మీకు ముచ్చటగా ఉంటుందో— అది మీరే తెద్దురూ— అంటుంది మీ అక్కయ్య! . అలాగని మా ప్రేమ తగ్గిపోయిందంటావా?"

"నేనందామన్నా అక్కయ్య ఒప్పుకోదుగా!" అని ప్రకాశం నవ్వాడు

"ఇది మాటవరస కనుకునేది కాదురా! దీని వెనకాల కొన్నేళ్ళ కద వుంది తమ పెళ్ళయిన తర్వాత కనిపించినప్పుడల్లా నన్ను చూసి 'పిరికివాడి' నన్నట్టు్ చూసేది సంగీత.


జీవితంలో ఆనందాన్ని,ఆహ్లాదాన్ని కలిగించే అనేక మధుర క్షణాలుంటాయి




తలనొప్పి మూలంగా మీ ఆనందాన్ని పాడుచేసుకోవద్దు*


2 ఆస్ప్రో తీసుకోండి

మైక్రోఫైన్ ఆస్ప్రో నొప్పిని అతిశీఘ్రంగా తొలగించును

ASPRO

Nicholas




నను లవ్ మారేజ్ చేసుకొని ఎంత సుఖం అనుభవిస్తోందో ప్రతి మాటలోను — ప్రతి చేతలోను ప్రతిఫలింపజేసేది నిజంగా నేను ఛాన్సు పోగొట్టుకున్నానా అని చాలాకాలం మథనపడుతూండే వాడిని ఆఖరికి వెంకట్రావు అదృష్టానికి అసూయపడే స్థితికి కూడా దిగివారాను. ఆ తర్వాత కొన్నాళ్లకి ఉద్యోగం రావటం—పార్వతితో పెళ్లి నిశ్చయం కావటం ఒకేసారి జరిగాయి! సంగీత మాటలు అబద్ధం చేయాలన్న అభిలాషకన్న నా నమ్మకాన్ని నిరూపించుకోవాలన్న ఆరాటం నాకెక్కువగా ఉండేది. ప్రేమించి పెళ్లి చేసుకున్న సంగీత సంసారం కన్న — పెళ్లి చేసుకొని ప్రేమించుకున్న నా జీవితమే ఎక్కువ కాంతితో నిండిఉండాలని అనుక్షణం కోరుకొనే వాడిని. పార్వతిలో కొత్త జీవితం ఎంత మధురమయంగా గడిచిపోతున్నా — ఆ హృదయ స్పందన అంతా నిజంగా పెంచుకుంటున్న ప్రేమవల్లనా — లేక వయస్సులో కన్న ఆకర్షణ మాత్రమేనా—అని అప్పుడప్పుడు అనుమానం వచ్చేది. ఆ సందిగ్ధావస్థలో నేనాట్టేకాలం ఉండాల్సిన అవసరం లేకపోయింది. మా ప్రేమ స్వచ్ఛమైనదని — సంగీత సంసారానికెందులోను తీసిపోదని మరి కొన్నాళ్లకి నాకు తెల్సుకొనే అవకాశం కలిగింది."

"ఏం జరిగింది?" కుతూహలంగా అడిగాడు ప్రకాశం.

"పెళ్లయిన కొన్నాళ్లకే నాకు టైఫాయిడ్ వచ్చింది. అప్పటికింకా పార్వతికి నా దగ్గరంత చనువేర్పడలేదు. నేను జ్వరంతో ఒళ్లు తెలియకుండా పడివున్న అన్ని రోజులూ —రాత్రింబగళ్లు నాకెంత సేవ చేసిందంటే— నా జ్వరం తగ్గటానికి ముందే ఆమెకీ జ్వరం ముంచుకొచ్చింది. రెండు రోజుల దాకా ఆ సంగతి ఇంట్లో మా అమ్మకి—నాన్నగారికి కూడ తెలియనివ్వలేదన్నమాట! ఆ పైన కోడలు పడిన శ్రమని వర్ణించటానికి ఆ అత్తగారికి మాటలే చాలలేదు. ఆ తర్వాత పార్వతి తీర్చుకున్న మొక్కులు - వారం వారం ఉపవాసాలు — ఈ రోజుల్లో కూడ ఏమిటీ చాదస్తం అని నాకు నవ్వు తెప్పించినా — 'పోరా నీ వేళాకోళాలు నువ్వూను—అన్నాళ్లు ఆ పిల్ల ఎంత బాధపడిందో నీకేం తెల్సు—' అని అమ్మ నా మాటలు కొట్టిపారేసింది. సనాతన సంప్రదాయాన్ని ఆచరించటమేనా— లేక నిజంగా నామీద ప్రేమని వ్యక్తం చేసుకోటానికే పార్వతి ఈ వ్రతాలన్నీ చేస్తోందా— అన్న సందేహం నన్ను చాలాకాలం వెంటాడేది! అటువంటి సమయంలోనే మా మురళి ఆమె కడుపున పడ్డాడు. పుట్టింటికి వెళ్లే ముందు 'ఆడదానికి పురుడు పునర్జన్మంటారు. ఒకవేళ నాకేదయినా అయి పోతే' అంటున్న పార్వతి మాటలు మరి రాకుండా ఆమె నోరు మూయగలిగాను కాని.. నా భయాన్నించి తప్పించుకోలేకపోయాను. రెండు నెలలపాటు నేను పడిన మథన ఇంతా అంతా కాదు! పార్వతి వెళ్లిపోయాక కాని నా జీవితాన్ని ఆమె ఎంత ఆక్రమించుకుందో తెలిసిరాలేదు! ఇంట్లో ఏ పని చేస్తున్నా ఆమె ఎదురుగా ఉన్నట్లే అనిపించేది — ప్రతి పనిలోను ఆమె పాలు పంచుకున్నట్లే ఊహించుకొనేవాడిని. అంతలోనే ఆమె లేని వాస్తవంలోకి వచ్చి నిరుత్సాహంతో కృంగిపోయేవాడిని. పార్వతి దగ్గరలేని లోటు నా కనుక్షణం అనుభవమయ్యేది. ఇంట్లో అంతా వేళాకోళం చేస్తున్నా పట్టించుకోకుండా—అత్తారింట్లో నవ్వుకుంటారేమో అన్న ఆలోచన అయినా లేకుండా పురిటికి మూడురోజులు ముందే పార్వతి దగ్గరకి పరిగెత్తాను"

"ఆ తర్వాత అక్కయ్యతోపాటు నువ్వూ పురిటినొప్పులు పడ్డావన్నమాట!" ప్రకాశం నవ్వాడు.

విశ్వం కూడా నవ్వాడు. "అవును. అంత బాధ పడ్డాకనే మా ప్రేమెంత గాఢమయినదో నాకు తెల్సివచ్చింది. ఆ తర్వాత సంగీత కనిపించినప్పుడు గిల్టీగా ఫీలవవల్సిన అవసరం నాకు కలగలేదు. ఆమె చెప్పుకొనే లవ్ మారేజీలోని సుఖశాంతులతో మేమనుభవిస్తున్న మేరీడ్ లవ్‌లోని సుఖ సంతోషాలు ఏ మాత్రం తీసిపోలేదు..."

"మరి వెంకట్రావు పూర్ ఫెలో అని"

"ఆ సంగతే చెప్పబోతున్నాను. నిజంగా సంగీత చెప్పుకుంటున్నట్టు, అదే లవ్ మారేజ్ అయితే — అతను లక్కీ ఫెలోనే అయివుండేవాడు. కాని సంగీత అతన్ని ఏనాడూ ప్రేమించలేదు!"

ప్రకాశం ఆశ్చర్యపోయాడు. "మరి!"

"...కేవలం పెళ్లి చేసుకుంది!"

"అంటే, ప్రేమించింది నిన్నంటావా?"

"ఊహూ! .. అని నేననటంలేదు. అనుకోవటమూలేదు. నిజం చెప్పాలంటే ఆమె ఎవ్వరినీ ప్రేమించలేదు — అసలామెకు ఇంకొకరిని ప్రేమించటమే చేతకాదు... ఆమె ప్రేమించిన వ్యక్తంటూ ఒకరుంటే అదెవ్వరో కాదు — ఆమే!"

"చిత్రంగా చెపుతున్నావ్!"

"జరిగింది వింటే చిత్రంకాదని నీకే తెలుస్తుంది. అసలు సంగీతకి కావల్సింది తను

తాజా వార్తలకు ఆంధ్రపత్రిక దినపత్రిక చదవండి !

వైద్యము

నత్తియుందా ? బాగుగామాట్లాడుటకు డా. సూరత్‌కర్ "అంటిస్టామర్ సెట్సు" వాడండి. అనేకులు లాభపడ్డారు. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాసి, 50. Ps. Stamp జతచేసి పంపండి.

**Ramakant Brothers,**
**480, Shanwarpeth, Poona-30.**

డా. పి.వి.కె. రావ్, B.A., (సెక్స్) స్పెషలిస్



వైద్యవిద్వాన్ — వైద్యాచార్య
హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్నదగుట, శ్రీఘ్రస్ఖలనము, శుక్లనష్టము, సుఖరోగములకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, పోస్టుద్వారాకూడా చికిత్సగలదు

రావూస్ క్లినిక్
టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ : 700.







బాధ నివారణ కోసం
**అయొడెక్స్**
రుద్దటం అవసరం

ఇతర ఆయింట్‌మెంట్స్ మీకు బాధనుంచి ఉపశాంతిని యివ్వవచ్చు. అయొడెక్స్ ఉపశాంతిని యిస్తూ, బాధను నివారిస్తుంది. దీనిలో అయొడిన్ ఉంది గనక.

కండరాల నొప్పులకూ, కీళ్ళ నొప్పులకూ ఒకే ఒక ఆయింట్‌మెంట్-అయొడెక్స్.





అయొడెక్స్-మిమ్మల్ని మళ్ళీ చురుకుగా పనిచేసేలా చేస్తుంది.

లింటాస్-IODEX 2 75 TL

# నిజం చెప్పకు

ప్రేమించే భర్తా కాదు—తన్ను ప్రేమించే ప్రియుడు కాదు! ఆమె కోరుకొనేది నలుగుర్లోను గుర్తింపు అంటే తనేంచేసినా నలుగురు మెచ్చుకోవాలని కోరిక. అందుకనే, తనో అసాధారణమైన వ్యక్తి నని నిరూపించుకోవాలని నాతో ప్రేమ సంగతి ఎత్తింది నేనే ఆనాడు అవునని ఉంటే—ఇప్పుడా పూర్‌ఫెలోని నేనయి ఉండేవాడిని . . పాపం, వెంకట్రావు ఎంతో మంచివాడు కనుకనే, ఆమె ఏం మాట్లాడుతున్నా — ఏం చేస్తున్నా సహిస్తున్నాడు! ఆమధ్య వచ్చినప్పుడు అతను చెప్పకొని ఒకటే ఇదయ్యాడు "

"ఆవిడేమంటుంది ?"

"ఏమంటుంది ? అతని ప్రేమ ఒట్టి బూటకమట ! నిజమైన ప్రేమ ఎప్పుడూ ఒక్కలాగే ఉంటుందిట ! ఆమె దృష్టిలో నిజమైన ప్రేమంటే — పెళ్ళాం కావాలంటే ఆఫీసు ఎగగొట్టయినా మొగుడు సినిమాకి రావాలి ఏం కొనమంటే అది కొనాలి — ఎప్పుడు కొనమంటే అప్పుడు కొనాలి ఎక్కడికి రమ్మంటే అక్కడికి రావాలి — ఆమె వద్దంటే అతను వెళ్ళాల్సిన ప్రయాణం కూడా మానుకోవాలి ! ఇదీ ఆమె కాన్సెప్ట్ ఆఫ్ లవ్ ! ఎప్పుడయినా వీలులేక ఆమె చెప్పినపని అతను చెయలేక పోయాడనుకో — ఇంకాపూట ఇంట్లో నిరాహారదీక్ష చేసిందన్నమాటే ! ఎన్ని చేసినా భరిస్తున్నాడు కాని— ఆమె మాటిమాటికి అంటున్న ఒక మాటను మాత్రం అతను సహించలేకపోతున్నాడు ! ఆ మాటకు వస్తే వెంకట్రావేమిటి — ఏ మగవాడూ సహించలేడు !"

"ఏమంటుందేమిటి ?"

"ప్రేమించి పెళ్ళి చేసుకున్నందుకు బాగానే శాస్తి చేస్తున్నావ్ — అదే నీ స్థానంలో విశ్వం వుంటే ఎప్పటికీ అలా చేసుండేవాడు కాదు — అతను చెప్పినట్లు పెళ్ళి చేసుకొనే ప్రేమించాల్సింది !— అని "

"మైగాడ్ ! "

"నిజంగా వెంకట్రావు ఎంత ఉన్నతమైన మనిషి కాకపోతే — ఆమెను క్షమించగలడు ! ఆఖరికి నన్ను వచ్చి నచ్చచెప్పమన్నాడు ఆమె భ్రమని తొలగించమన్నాడు . కాని, నేను వెళ్ళలేదు. అలా వెళ్ళటంవల్ల జరిగే లాభం

కన్న నష్టం ఎక్కువుందని చెప్పాను. ఆమె మూర్ఖత్వానికి జాలిపడి క్రమ క్రమంగా మంచిగా మార్చాలేకాని ఇలా మూడో మనిషి జోక్యం కల్పించుకోవటం మంచిది కాదన్నాను నేను రావటంవల్ల ఆమె మరింత మొండి కెత్తడమే జరుగుతుందని చెప్పాను. ఆమె కింకా ప్రేమంటే ఏమిటో తెలియదని — మానసికంగా పెరిగిననాడు కాని జీవితపు విలువలు తెలియవని — అందుకు అతన్నే సహనంతో కృషి చేయమని చెప్పి పంపించాను. కాని, ఒకవేళ అతనిస్థానంలో మరెవ్వరయినా ఉండుంటే ఆమె బ్రతుకేమయి ఉండేది! సంగీత అంటున్న మాటే నిజమయివుంటే వాళ్ళ జీవితాలేమయి ఉండేవి! .''

ప్రకాశం గీర్ఘాలోచనతో విశ్వం వైపు చూస్తూండి పోయాడు

''నే నెంత నిజం చె పు తు న్నా—ఆమె చెప్పిన అబద్ధాన్ని నమ్మటానికే వెంకట్రావు మనస్సు మొగ్గు చూపింది ఆ మాట అతను చెప్పకనే చెప్పాడు అందుకనే నే నిందాకా అన్నాను అబద్ధానికున్న అవసరం నిజానికి లేదని అంత తెల్సిన మగవాడే అ లాం టి స్థితిలో ఉన్నాడంటే ఇంక ఏమీ తెలియని ఆడదాని విషయం చెప్పనక్కరలేదు తియ్యని అబద్ధాలు అరడజను అవలీలగా ఆడినా ఆడది భరిస్తుంది కాని చేదునిజం ఒక్కటి కూడా అరాయించుకోలేదు మీ ఆఫీసులో లేడీ టైపిస్టు ఇంటికి కాఫీకి వెళ్ళానని చెప్పేకన్న తనకో నైలక్సు చీర తీసుకుందామని బజారు వెంట తెగ తిరిగానని ఓ కోత కొయ్యి గంట ఆలశ్యంగా వచ్చినాసరే—అసలా చీర లేక పోయినా సరే నిన్ను క్షమించేస్తుంది మీ ఆవిడ ''

ప్రకాశం నవ్వకుండా ఉండలేకపోయాడు

''ఒరేయ్ నిజం చెప్పవద్దన్నాను కదాని ఇప్పుడు నే చెప్పేవన్నీ అబద్ధాలనుకునేవు సుమా! మన మధ్య జరుగుతున్నవన్నీ మాత్రం సెంట్ పెర్సంట్ ఫేక్ట్సు''

''సరే, నీ నిజాల చిట్టా కట్టిపెట్టి ఇప్పుడీ గండం గడిచేదెలాగో చెప్పు''

''చెప్పానుగా ఓ చక్కని అబద్ధాన్ని ఆశ్రయించమని!''

''అంటే?''

''జరిగిందాన్ని జరగలేదని చెప్పటమే! బోధపడలేదా? నువ్వావేళ చెప్పిందంతా అందమైన అబద్ధమని ... పరిహాసానికని సునంద పాత్ర కల్పించానని చెప్పు ఆ తర్వాత మన జానకిరాంగారి సునంద ఉందిగా! అదేరా! అయిదేళ్ల బొట్టిది దాన్ని రేపు తీసుకువెళ్లి చూపించు. తనకు చెప్పిందీ సునందే అని చెప్పు. ఇంక ఆ తర్వాత రాధ ముఖం చూడు

నీకు కవిత్వం పుట్టుకు రాకపోతే నన్నడుగు. నిన్ను మంచం దిగనిస్తే ఒట్టు .''

''ఛ! పోరా .'' సిగ్గుగా అన్నాడు ప్రకాశం.

''నిజంగా! ఈ వేళే ఎక్స్‌పెరిమెంట్ ప్రారంభించు. రేపు సునందని తీసుకువెళ్ళి చూపించు ఎల్లుండి మా యింటికి రాధా సమేతుడివై మరీ వస్తావని కాగితం మీద రాసిస్తా . .'' అంటూ జేబులు తడుము కున్నట్లు నటించాడు విశ్వం

''సరే, నీ మాటెందుకు కాదనాలి!''

''విష్‌యు గుడ్‌లక్!''

* * *

రెండోనాడు సాయంత్రం సరిగ్గా ఆరుగంటలకి విశ్వం వాళ్లింటికి రాధతో సహా వచ్చాడు ప్రకాశం

పార్వతి వాళ్లను పరమానందంతో ఆహ్వానించింది కళకళలాడుతున్న రాధని తన చేతుల్లోకి తీసుకుంది

ఆ సమయానికి జనకిరాంగారి సునంద కూడ అక్కడేఉంది—పార్వతీ వాళ్ల చంటి పిల్లాడితో ఆడుకుంటూ ఒళ్లోకి తీసుకున్న తమ పిల్లాడి మీద కన్న సునంద మీద రాధ దృష్టి నిలవటం పార్వతికి ఆశ్చర్యం కల్గించక పోలేదు అంతలోనే విశ్వం అతిథి మర్యాదల విషయం గుర్తుచేయటంతో ఆసంగతే మర్చి పోయింది!

నూతన వధూవరుల్ని దృష్టిలో పెట్టుకొని విశ్వం తన పెళ్లినాటి కబుర్లు చెపుతూ పార్వతి నేదో ఆటలు పట్టిస్తున్నాడు క్రొత్త పెళ్లికూతురు పాత వధూవరుల ముచ్చట్లు వింటూ ముసిముసిగా నవ్వుకుంటోంది

ప్రకాశం ఆమెవైపే తదేకంగా చూస్తూ కూర్చుండిపోయాడు

అతని కళ్ళల్లో నీళ్ళు నిల్చి ఉండటం ఆడవాళ్ళెవరూ గుర్తించలేదు!

క్రొత్త సంసారం చిక్కుల్లో పడకుండా అతనికి దారి చూపినందుకు కృతజ్ఞతగానా? లేక భార్యని వంచన చేస్తున్నందుకు బాధ పడుతున్నాడా? .

ఎందుకో విశ్వానికి అర్థంకాలేదు!

మగవాళ్ళ గుండెల్లో మండుతున్న నెగళ్ళు గురించి తెలియని ప్రియ భార్యలు కన్నుల నిండా వెన్నెల నింపుకొని వాళ్ళ మనస్సులపై పన్నీరు చిలకరిస్తూనే ఉన్నారు!

## జీవించు ప్రేమకై

మల్లెలాగ తెల్లగా
మంచులాగ చల్లగా
వుండాలి నీ మనసు
వుంటేనే అది సొగసు

పాటకడవ జీవితం
చేసుకో ప్రభావితం
మనసు తెల్ల కాగితం
రాసుకో సుభాషితం

స్నేహం అది మధురం
ద్వేషం మరి గరళం
గరళం అది మరిగి మరిగి
మధురంగా మారి పోతే
మేక నడుచు పులి ప్రక్కనే
శాంతి వెలయు ఈ లెక్కన

మనిషి బ్రతుకు చిత్రమైతే
సంస్కారం చట్టమైతే
శోభించును సువాసనల
పూయించును సుహాసినుల

మనిషి బ్రతుకు మూన్నాళ్ళ
అందు బలం ఎన్నాళ్ళ?
బలముందని, ధనముందని
చెలరేగిన మనిషి కొరకు
తావు లేదు చరిత్రలో
విలువ లేదు ధరిత్రిలో

పలికే ప్రతి గుండెలోన
ప్రేమనేది గంటయితే
మ్రోగాలి గణ గణ గణ
ద్వేషానికి జనగణమన

—యస్.కాశీవిశ్వనాధం.


త్వరలో ప్రారంభం!

* 'చరక సంహిత' *